ఖమ్మం జనగర్జన బహిరంగ సభకు తరలిన నేతలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఖమ్మం జిల్లాలో ఆదివారం కాంగ్రెస్ చేపట్టిన జనగర్జన సభకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, జెడ్పీ ఫ్లోర్‌లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శులు జనగామ ఉపేందర్‌రెడ్డి, బీర్ల ఐలయ్య, ఆలేరు అసెంబ్లీ కాంటెస్ట్ ఎమ్మెల్యే కల్లూరు రామచంద్రారెడ్డితో పాటు నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు తరలివెళ్లారు.

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

సోమవారం 03 జులై 2023

జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా ఉల్లి నాగరాజు

నవతెలంగాణ-చింతలపాలెం

జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా తనను ఎన్నుకున్నట్టు ఉల్లి నాగరాజు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు కోదాడలో బీసీ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యర్ర సత్యనారాయణ, జిల్లా కన్వీనర్ ధూళిపాల ధనుంజయ్ నాయుడు కలసి చింతలపాలెం మండల అధ్యక్షుడిగా కిష్టాపురం గ్రామానికి చెందిన తనను నియమించినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వ్యక్తిగత ప్రయోజనాల కంటే కూడా జాతిఅభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నియామక పత్రం అందుకుని అవకాశం వచ్చిన ప్రతి సందర్భంలో తన శక్తి మేరకు మన జాతి అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలియజేశారు.



సాయిచందు కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వవిప్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్, ప్రముఖ కవి,రచయిత, గాయకుడు సాయిచందు ఇటీవల గుండెపోటుతో మరణించగా, శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి,శాసనమండలి చైర్మెన్ గుత్తాసుఖేందర్‌రెడ్డిలతో కలిసి, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఆదివారం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.మృతుని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు.వెక్కివెక్కి ఏడుస్తున్న సాయిచంద్ సతీమణిని ఓదార్చారు.రాష్ట్ర ప్రభుత్వం,బీఆర్ఎస్ సాయిరాం కుటుంబం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



నేడు ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భువనగిరి

నిరుపేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం సోమవారం నిర్వహించబోయే మహాధర్నాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ పట్టణ కమిటీ కార్యదర్శి మాయ కృష్ణ విజ్ఞప్తి చేశారు. సోమవారం ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేదలను కలిసి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఏండ్ల కింద 700 సర్వే నెంబర్‌లో నిరుపేదలకు ఇళ్ల పట్టాలిచ్చి ఇంతవరకు ప్లాట్లు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.నిరాశ్రయులకు అందరికీ ప్లాట్లు వచ్చేవరకు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ నాయకులు బందు ఎల్లయ్య, పట్టణ కన్వీనర్ గంధమల్ల మాతయ్య, చింతల శివ, నిర్వాసితులు యాకుబ్, మంజుల, రేణుక, మంగ పాల్గొన్నారు.



ధర్నాను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గసభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-కోదాడరూరల్

నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని సుందరభవన్‌లో నిర్వహించిన టౌన్ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, పేదలకు డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు మూడు ఎకరాల భూమి ఇస్తానని నేటికీ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని తెలిపారు. గ్రామాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం అక్కడక్కడ కొసమెరుపులాగా డబల్ బెడ్రూం పంపిణీ చేసిందే తప్ప అర్హులైన పేదలకు ఒక్క డబల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని, కొన్ని గ్రామలలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రస్తావనలేదని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేడు నిర్వహించే ధర్నాకు, కలెక్టర్ కార్యాలయానికి అర్హులైన పేదలు దరఖాస్తులతో రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, శ్రీనివాస్, సంఘమయ్య, దేవరాజు, నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.



క్రీడలు మానసికోల్లాసం

- మంత్రి జగదీశ్‌రెడ్డి తనయుడు వేమన్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

క్రీడలతో మానసికోల్లాసం పెంపొందుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి తనయుడు వేమన్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో జీజేఆర్ కప్ 2023 సూర్యాపేట నియోజకవర్గ స్థాయి గ్రామీణ క్రీడోత్సవాలను గ్రామస్థాయి ఆటల పోటీలను ప్రారంభించి మాట్లాడారు.అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో జీజేఆర్ గ్రామీణ క్రీడోత్సవాలలో పాల్గొని వివిధ ఆటలు ఆడి క్రీడాకారులు ఉత్సాహపరిచారు. పలు కార్యక్రమాలలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి, ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్, జెడ్పీటీసీ భూక్యాసంజీవ్‌నాయక్, సర్పంచుల ఫోరంమండలాధ్యక్షుడు జూలకంటిసుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, గుర్రం సత్యనారాయణరెడ్డి,జటంగి వెంకటేశ్వర్లు,గోవిందరెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు పుట్ట గురువేందర్, బీఆర్ఎస్ యువజనవిభాగం ఉపాధ్యక్షుడు భూక్యానాగునాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులను ప్రజలే కాపాడుకోవాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



ప్రభుత్వ బడులను ప్రజలే కాపాడుకోవాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మండలంలోని నెల్లికల్ గ్రామంలో ఆదివారం తెలంగాణ పౌర స్పందన వేదిక నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ బడులను ఎవరు కాపాడుకోవాలి?, ప్రభుత్వ బడికి పిల్లలు ఎందుకు రావడం లేదు? అనే అంశాలపై రచ్చబండ చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడులను కాపాడుకునే బాధ్యత ప్రజలందరి మీద ఉన్నదని తెలిపారు. ప్రభుత్వ బడులలోనే పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ ఉపాధ్యాయుల మీద నమ్మకం ఉంచి పిల్లలను ప్రభుత్వ బడికి పంపి ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం తీసుకురావాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో 10 మందితో కూడిన కమిటీ సోమవారం నుండి 15 రోజుల కార్యాచరణకు నెల్లికల్, ఆవాస గ్రామాలలో ఇంటింటి సర్వే చేసి పిల్లలందరిని ప్రభుత్వ బడిలో చేర్పించే విధంగా కార్యాచరణ తీసుకున్నందుకు తెలంగాణ పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు పాల్వాయి అంజిరెడ్డి గ్రామస్తులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, ఉప సర్పంచ్ కార్తీక్, మండల విద్యాధికారి తరి రాములు, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం, యూటీఎఫ్ జిల్లా నాయకులు వడ్త్యా రాజు, ఎరనాగుల సైదులు, ఎం.ప్రసాద్, వీరాసింగ్, సహదేవి, సీనియర్ నాయకులు సరోజినీ దేవి, కృష్ణవేణి, మండల నాయకులు మోతీలాల్, శైలజ గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్ నుంచి మిర్యాలగూడకు కొత్త రైలుమార్గం

- ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం
- నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రైల్వే శాఖకు తాను ప్రతిపాదించిన ప్రాజెక్టులన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌ను సందర్శించి మౌలిక సదుపాయాలు పరిశీలించిన అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డోర్నకల్, నెలకొండపల్లి, కోదాడ, హుజూర్‌నగర్, దామరచర్ల, మిర్యాలగూడ రైలుమార్గానికి రైల్వేశాఖ సూత్రప్రాయంగా అంగీకరించిందన్నారు. సర్వే, సమగ్ర ప్రాజెక్టు నివేదికకు రైల్వేశాఖ 3కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. జగ్గయ్యపేట వయా జాన్ పహాడ్, దామరచర్ల మిర్యాలగూడ రైల్వేడబల్ లైన్ చేయ నున్నారన్నారు. పాసెంజర్ రైలు నడిపే ప్రతిపాదన పరిశీలనలో ఉందని తెలిపారు. మేళ్లచెరు నుండి హుజూర్‌నగర్, విష్ణుపురం, మిర్యాలగూడ వరకు పాసెంజర్ షటిల్ ట్రైన్ ప్రతిపాదన ఒప్పుకున్నారని తెలిపారు. భారతీయ రైల్వేలో నల్లగొండ నియోజకవర్గం గుండా రాకపోకలు కొనసాగేలా మరిన్ని రైళ్ల కోసం ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో తరచు ప్రధాన మంత్రి మోడీ, రైల్వేశాఖ మంత్రి వైష్ణవి అశ్విన్‌ను కలిసి చర్చించి ప్రతిపాదిస్తున్నట్టు ఆమోదం పొందుతున్నట్టు పేర్కొన్నారు. మిర్యాలగూడ రైల్వేస్టేషన్ మెరుగైన ప్రయాణికులకు కల్పించేందుకు నివేదిక అందిస్తే చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చిరుమరి కృష్ణయ్య, డీసీసీ అధ్యక్షులు కే. శంకర్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బిఎల్ఆర్ లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు టీ.అర్జున్, నాయకులు కోట శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ అధిష్టానాన్ని కలుస్తాం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

టీడీపీ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం నల్లగొండ పార్లమెంటు అధికార ప్రతినిధి ఆదివారం నరేందర్‌గౌడ్ అధ్యక్షతన స్థానిక రైస్ మిల్లర్ అసోసియేషన్ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సోమగాని నరేంద్రగౌడ్, పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు మార్చాలని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు రసాయన జ్ఞానేశ్వర్‌ను కలవనున్నట్టు తెలిపారు. వెంకటేశ్వర్లపై నాయకులు అసంతృప్తితో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి రమేష్, బెల్లంకొండ రామా, జోగి, ఎలుక వెంకటేశ్వర్లు, ఎస్కే ఆలీ, ఇంజమూరి వెంకటయ్య, గోవిందు, నేలపట్ల అంజయ్య రావిరాల లింగయ్య, పి.సురేష్ లింగారెడ్డి, వెంకట్ నారాయణ, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం కింద రూ.5 లక్షలు ఇవ్వాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



ఇండ్లు, ఇంటి స్థలం లేని పేదలందరికీ ఇంటి స్థలంతో పాటు గృహలక్ష్మి పథకం కింద 5 లక్ష రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మేకల లింగయ్య భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చిట్యాల మండల కమిటీ సమావేశం రెడపాక మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గృహలక్ష్మి పథకం కింద 3 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించింది. ఇంటి నిర్మాణం చేయడానికి అవసరమైన స్టీల్, సిమెంట్, ఇటుకలు, వర్కర్స్ చార్జీలు పెరిగినందున రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించిన 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, పేదలందరికీ ఇంటి స్థలంతో పాటు గృహలక్ష్మి పథకం కింద మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 3న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ ముందు నిర్వహించే ధర్నాలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గాలలో కొన్ని గ్రామాలలో డబుల్ బెడ్రూమ్ ఇల్లు పూర్తయిన లబ్ధిదారులు గుర్తించడం లేదని, గుర్తించిన దగ్గర పొజిషన్ ఇవ్వలేదని, 1995 నుండి 2000 సంవత్సరం వరకు ఇళ్లస్థలాల గుర్తించి ప్రభుత్వం సేకరించిన స్థలాలలో పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, స్మశానవాటికలు, మిషన్ భగీరథ ట్యాంకులు నిర్మించారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ఇళ్ల స్థలాల పంపిణీ జీవోను రద్దు చేసిందని దీనిని పునరుద్ధరించి వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చిట్యాల మండల కార్యదర్శి మెట్టు పరమేష్, మండల ఉపాధ్యక్షులు రెడపాక మల్లయ్య, నాయకులు రుద్రవరం మహేశ్వర్, కడగంచి నరసింహ, నాతి వెంకట్రామయ్య, అరూరి శంబయ్య, లొడే విష్ణు, నరసింహ, నకిరేకంటి రాములు, మెట్టు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



వేములకొండను మండలకేంద్రంగా ప్రకటించాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వేములకొండ గ్రామాన్ని నూతన మండలకేంద్రంగా ప్రకటించాలని అఖిలపక్షం నాయకులు 345 రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు.ఆదివారం గ్రామంలో హైదరాబాదు నుంచి పెద్దఎత్తున యువకులు, నాయకులు తరలివచ్చి మండల సాధన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వేములకొండ చుట్టు పక్క గ్రామాల ప్రజలు మండలకేంద్రానికి వెళ్ళడానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు.ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు పరిపాలనా సౌలభ్యం కోసం అన్ని అర్హతలు గల వేములకొండ గ్రామాన్ని ప్రభుత్వం నూతన మండలకేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నూతన మండల కేంద్రంగా ప్రకటించాలని సుమారుగా సంవత్సర కాలంగా నిరసన చేపట్టినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.కళాకారులు మార్గం సత్తయ్య బృందంచే ఆటాపాటా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడ లక్ష్మమ్మ బాలయ్య,ఎంపీటీసీ సామరాంరెడ్డి, ముద్దాపురం సర్పంచ్ పెద్దిరెడ్డి ఉప్పల్‌రెడ్డి, వెంకటాపురం సర్పంచ్ కొత్త నర్సింహ, కొత్త రామచంద్రం, గుజ్జ రమేశ్, బందారపు వెంకటేశం, అంబటి శ్రీను, కప్పలవిష్ణు, ఎలగందులఅంజయ్య, ఆకులవెంకన్న, జనార్దన్‌రెడ్డి, రసూల్, రాములు, మండలసాధన సమితి సభ్యులు, అఖిలపక్షం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

రైతులు పంటల సాగు కోసం వివిధ బ్యాంకులో తీసుకున్న పంట రుణలను ఏకకాలంలో రూ. లక్ష మాఫీ చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన మండలకేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు.రైతు రుణాలను మాఫీ చేస్తామని బీఆర్ఎస్ 2018 ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీ ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.2018 ఎన్నికల్లో రెండవ సారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం నాలుగు విడతల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని ఇప్పుడు వరకు కేవలం 5 శాతం వరకే మాఫీ చేసిందన్నారు.ప్రభుత్వం కాలవ్యవధి ఇంకా నాలుగు నెలలు మాత్రమే ఉందని, మిగతా రైతులకు ఎప్పుడు రుణమాఫీ చేస్తారని ప్రశ్నించారు.రూ.21556 కోట్లు రుణమాఫీకి అవసరం అని ప్రభుత్వం అంచనా కాగా బ్యాంకర్ల లెక్క ప్రకారం రూ.27 వేల కోట్లపైగా చెల్లించాల్సి ఉంటే కేవలం సమరు రూ. 1100 కోట్లు మాత్రమే విడుదల చేసి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ పట్ల నిర్లక్ష్యంగా ఉందన్నారు. పంటరుణాలకు వడ్డీ మీద వడ్డీ పెరగడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఇచ్చిన హామీలకు దిక్కే లేదు కానీ కొన్ని కులవృత్తుల బీసీలకు లక్ష రూపాయల ఆర్థికసాయం అంటూ దళితబంధు, గిరిజన బంధు అంటూ ప్రజలను మోసం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.

బీసీల పట్ల పాలకులది సవతి తల్లి ప్రేమ

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రతిసారి ఎన్నికలు రాగానే బీసీల పట్ల పాలకులు కపట ప్రేమ వలకబోస్తూ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని పెరిక హాస్టల్‌లో నిర్వహించిన కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల స్థాయి బీసీ సంక్షేమ సంఘం, ప్రజాసంఘాల ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఐక్యత ద్వారా రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని, తద్వారా బీసీలకు చట్టబద్ధంగా రావలసిన అన్ని రకాల హక్కులు పొందవచ్చు అన్నారు. ఓటు అనే ఆయుధం ద్వారానే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లెపల్లి అంజి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాలను వెంటనే మంజూరు చేయాలని అలాగే మండలానికి గురుకుల హాస్టల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సభకు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఇనుగుర్తి వెంకటరమణచారి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడెపల్లి కృష్ణమాచారి, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లుట్ల శీను, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులుజిల్లేపల్లి అంజి, బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనుంజయ నాయుడు, బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలి శ్రీనివాస నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ-నకిరేకల్

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో నకిరేకల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని సీఎల్పీ మాజీ నేత, మాజీ హోం శాఖ మంత్రి కుందూరు జానారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే నన్నారు. ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై ఎలాంటి దాడులు, దౌర్జన్యాలు చేసిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన సాగిస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలోని నాయకులు ఐకమత్యంతో ఉండి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్, డీసీసీ అధ్యక్షులు



కేతావత్ శంకర్‌నాయక్, మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, నాయకులు లింగాలవెంకన్న, పన్నాలరాఘవరెడ్డి పాల్గొన్నారు.

నరకం అనుభవిస్తున్నా పాలకులకు పట్టదా?

నవతెలంగాణ-రామన్నపేట



20 ఏండ్లకింద టీడీపీ ప్రభుత్వ కాలంలో వేసిన మండలంలోని వెల్లంకి గ్రామం నుండి గుండ్రంపల్లి గ్రామం వరకు ఉన్న ఎనిమిది కిలోమీటర్ల రోడ్డు నేడు శిథిలావస్థకు చేరి ప్రయాణికులు, ప్రజలు వివిధ రకాల ప్రమాదాలకు గురై నరకం అనుభవిస్తున్న నేటి పాలకులు పట్టించుకోకపోవడం శోచనీయమని టీడీపీ భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణమాచార్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నర్సింహ ఆరోపించారు.ఆదివారం టీడీపీ వెల్లంకి గ్రామశాఖ ఆధ్వర్యంలో వెల్లంకి నుండి గుండ్రాంపల్లి వరకు పాదయాత్ర నిర్వహించారు.పాదయాత్రకు బీఎస్పీ, జనసేన నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించి పాదయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోడ్డు వేసి ఇప్పటికీ 20 ఏండ్లుపూర్తయ్యిందన్నారు.పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని గుంతలు పడి, కంకరతేలి నరకదారిగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ రోడ్డులో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, అనేకమంది తీవ్ర గాయాలకు గురై వికలాంగులుగా మారారన్నారు.వెంటనే అధికారులు స్పందించి నూతన రోడ్డును నిర్మించాలని అనేకమార్లు గుండ్రాంపల్లి, వెల్లంకి గ్రామానికి చెందిన ప్రజలు, నాయకులు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు.ఈ పాదయాత్రలో టీడీపీ రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పోచబోయిన నర్సింహ, ప్రోగ్రాం ఆర్గనైజర్,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్, నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి యాతాకుల అంజయ్య, రామన్నపేట మండలఅధ్యక్షులు నీల యాదయ్య, తెలుగు యువత అధ్యక్షుడు ఫజల్, జనసేన ఉపాధ్యక్షులు తాటిపాముల సాయిగౌడ్, బీఎస్పీ ఉపాధ్యక్షులు గునిరాజు, నాయకులు గంజిరంగయ్య, పోచబోయినమల్లేష్, క్యాత్రేగు సంజీవ్, కందాలరాజేష్, తాటిపాముల రాజు, కురుమ మహేందర్, జనసేన కార్యకర్తలు తూడి సంజయ్, ఎడ్ల శ్రీధర్‌రెడ్డి, బండ్ల చిట్టి, వినయ్, మహేష్ బీఎస్పీ నాయకులు సతీష్, కిరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహనా పెంచుకోవాలి

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని నాయినవాని కుంట తండాలో ఏకే ఫౌండషన్ చైర్మెన్ కట్టేబోయినన్ అనిల్‌కుమార్ హైదరాబాద్‌లోని, ఓమిని ఆసుపత్రి డాక్టర్ వారీష్ టీమ్ ద్వారా ఆదివారం గిరిజనులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. హాస్పిటల్ తెరపిస్ట్ అనేపాక రవికుమార్, కట్టేబోయిన విశాల్ యాక్సిడెంట్ జరిగినప్పుడు మనం చేయాల్సిన సపోర్ట్, ప్రథమ చికిత్సపై వివరించారు. ఎవరైనా గుండె పోటుకు, ఫిట్స్, పాముకాటుకు, కరెంటు షాక్‌కు, యాక్సిడెంట్‌కు గురైనప్పుడు ఆ అత్యవసర సమయంలో మనము అందించే సిపిఆర్ శిక్షణ ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ బృందం, బీఆర్ఎస్ నాయకులు రమావత్ నరేష్, వార్డు మెంబర్ బాలు, శర్మన్ వినోద్, గ్రామ పెద్దలు, యువత, ఫౌండేషన్ సభ్యులు మన్నెం కోటి, మేకల శివ, అనిల్, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
సోమవారం 03 జులై 2023

ప్రమాద బాధితునికి పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మలిగిరెడ్డి రంగారెడ్డికి ప్రమాదవశాత్తు చెయ్యి విరిగింది. చికిత్స అనంతరం ఆదివారం టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ రంగారెడ్డిని పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, కేతేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంపాసాటి శ్రీనివాస్ యాదవ్, నాయకులు ఎండీ.యూసుఫ్, అబ్దుల్ మజీద్, వంటెపాక సతీష్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

పోడుకు 'పట్టా'భిషేకం

- జిల్లాలో 20,446 దరఖాస్తులకు ..2,928 మంది ఎంపిక
- 5,042 ఎకరాల అటవీ భూముల పంపిణీ
- నిరాశలో గిరిజనేతరులు
- జేబులు నింపితేనే పట్టా
- నేడు అర్హులకు హక్కు పత్రాలు ఇవ్వనున్న మంత్రి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



పోడు భూములను సాగు చేసుకుంటున్నా గిరిజనులకు హక్కు పటాలు పంపిణీ చేసేందుకు రంగం సిద్ధమైంది. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత తొలిసారిగా రాష్ట్రంలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్ గత నెల 30న పోడు పట్టాలను పంపిణీ చేశారు. జిల్లాలో ఏళ్ల తరబడి పోడు భూములు సాగు చేసుకున్న గిరిజన రైతులు వాటిపై హక్కు పొందేందుకు తరుణం ఆసన్నమైంది. శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం పోడుపట్టాలు జారీకి జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇంతకాలం అధికారులు, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరిగి విసిగిపోయిన రైతులకు ఉపశమనం కలగనుంది. జిల్లాలో వేలమంది అన్ని వర్గాలకు చెందిన రైతులు పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కానీ వారికి ఆ భూములపై ఎలాంటి హక్కులు లేవు. దీంతో వారంతా ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతు బీమాకు దూరం అవుతున్నారు. బ్యాంకుల నుంచి వచ్చే రుణాలు పొందలేకపోతున్నారు. ఇవే కాకుండా ఏటా కొన్ని ప్రాంతాల్లో అటవీశాఖ అధికారులు అవి తమ భూములుగా పేర్కొంటూ అడ్డుకుంటున్నారు. ఈ క్రమంలో రైతులకు అటవీశాఖ అధికారులు మధ్య తరచూ గొడవలు తలెత్తేవి. పోడు భూముల పట్టాల పంపిణీతో గొడవలకు పరిష్కారం దొరికినట్లు అయింది.

2,928 మంది ఎంపిక...


2005 కంటే ముందు అటవీ భూముల్లో సేద్యం చేసుకుంటున్నా వారికి పోడు భూములపై హక్కులు కల్పించేందుకు 2021 నవంబర్ 8వ తేదీ నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకు రైతులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. నల్లగొండ జిల్లాలో పోడు పట్టాల కోసం 20,446 మంది దరఖాస్తు చేసుకోగా సాగు భూములపై సర్వే నిర్వహించి, గ్రామసభలు నిర్వహించి అర్హులను గుర్తించారు. గ్రామస్థాయిలోనే ఫారెస్ట్ రైట్స్ కమిటీలే అర్హులని గుర్తించాయి. అక్కడ గుర్తించిన జాబితాను ఆర్డీవో స్థాయిలో సబ్ డివిజన్ లెవెల్ కమిటీకి పంపగా వారంతా స్క్రూటీని చేసి కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా స్థాయి కమిటీకి పంపించారు. 20,446 మంది 55,702 ఎకరాలపై హక్కుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కాగా చివరగా 2,928 మంది రైతులను అర్హులుగా ఎంపిక చేశారు. వీరికి 5,042 ఎకరాలకు సంబంధించిన పట్టాలు ఇవ్వనున్నారు. కాగా అర్హత ఉన్న తిరస్కరణకు గురైన అర్జీలకు మరోసారి అవకాశం కల్పించాలని ఏండ్లుగా పోడు భూములను సాగు చేసుకుంటున్నా అందరికీ అవకాశం కల్పించకుండా కొద్దిమందికే అవకాశం కల్పించి, అర్హులైన అందరికీ హక్కులు కల్పించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మండలాలు, ఎంపికైన అర్హులు

నల్లగొండ జిల్లాలో అడవి దేవులపల్లి, చందంపేట, చింతపల్లి, దామరచర్ల, దేవరకొండ, డిండి, మిర్యాలగూడ, నేరేడు కొమ్ము, నిడమనూరు, పీఏపల్లి, పెద్దవూర, తిరుమలగిరిసాగర్, త్రిపురారం, మండలాల్లోని 119 గ్రామపంచాయతీలు 160 ఆవాస గ్రామాలకు చెందిన 20446 మంది రైతులు 55 702 ఎకరాలపై హక్కుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కాగా నల్లగొండ జిల్లాలో అత్యధికంగా తిరుమలగిరిసాగర్‌లో 701 మంది, అత్యల్పంగా చింతపల్లి మండలంలో 8 మంది లబ్దిదారులను అధికారులు ఎంపిక చేశారు. అడవి దేవులపల్లిలో 131 మంది అర్హులను గుర్తించగా.. చందంపేటలో 572, చింతపల్లిలో 08, దామరచర్లలో 598, దేవరకొండలో 22, గుండ్లపల్లి 78, మిర్యాలగూడ 36, నేరేడు కొమ్ము 112, నిడమనూరు 18, పెద్దవూర 96, పీఏ పల్లి 345, తిరుమలగిరి సాగర్ 701, త్రిపురారం 211, మొత్తం 2,928 మంది లబ్దిదారులను ఎంపిక చేశారు. ఎంపికైన పోడు రైతులకు పట్టాలతోపాటు రైతుబంధు కూడా అందనంది.

కేసులకు పరిష్కారం దొరికినట్టేనా..?

నల్లగొండ జిల్లాలోని చందంపేట, నాగార్జునసాగర్, నేరేడు కొమ్ము, దామరచర్ల, పీఏ పల్లి మండలంలో



గిరిజన రైతులు పోడుపట్టాల కోసం అనేకమార్లు ధర్నాలు, రాస్తారోకోలు, నిరాహార దీక్షలు, తహసీల్దార్ కార్యాలయాల ముట్టడిని చేశారు. ఆ సందర్భంలో వారిపై పోలీసులు కేసులను నమోదు చేశారు. కాగా ముఖ్యమంత్రి గత 30న పోడు పట్టాలు పంపిణీ చేస్తూ కేసులను పూర్తిగా ఎత్తివేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో జిల్లాలో వందలాది మంది రైతులు, గిరిజన సంఘ నాయకులపై పెట్టిన కేసులన్నీ పూర్తిగా రద్దు కానున్నాయి.

నిరాశలో గిరిజనేతరులు

జిల్లాలో వివిధ మండలాల్లోని గిరిజనేతరుల కుటుంబాలు తరతరాలుగా పోడు భూములను సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలో సుమారు 5 వేలకుపైగా గిరిజనేతరులు పోడుపట్టల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ హక్కు పత్రాల జారీ విషయంలో ప్రభుత్వ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో వారంతా నిరాశకు గురవుతున్నారు. కాగా 75 సంవత్సరాలు సాగులో ఉన్నట్లు ఆధారాలు చూపితే వారికి కూడా పట్టాలు ఇస్తామని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

జేబులు నింపితేనే పట్టా

జిల్లాలోని అనేక మండలాలలో భూముల సర్వే పూర్తిస్థాయిలో చేపట్టకుండానే ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తే వారినే అధికారులు ఎంపిక చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. భూముల సర్వేలో అక్రమాలు జరిగాయని గిరిజనులు ఆరోపిస్తున్నారు. అర్హులను పక్కనపెట్టి అనర్హులకు పీటవేశారని ఆవేద చెందుతున్నారు. ఎకరానికి 50 వేల వరకు వసూలు చేశారని, ఎక్కడ భూముల సర్వే చేయలేదని, ఎవరైతే అధికారులు, ప్రజా ప్రతినిధుల జేబులు నింపితే వారిని మాత్రమే ఎంపిక చేశారని గిరిజన సంఘం, లంబాడి హక్కుల పోరాట సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు. జిల్లాలోని తిరుమలగిరిసాగర్, చందంపేట, నేరేడు కొమ్ము, తదితర ప్రాంతాలలో భారీగా అవకతవకలు జరిగాయని, గ్రామస్థాయి నుండి జిల్లా గిరిజన అధికారుల స్థాయి వరకు అందరి ప్రమేయం ఇందులో ఉందని పేర్కొంటున్నారు. అర్హులను కాదని అనార్హులకు పట్టం కట్టారని, 20 వేలకుపైగా దరఖాస్తులు వస్తే 29 వందల మందిని ఎలా ఎంపిక చేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. కాగా జిల్లాలోని నాగార్జునపేట, జమ్మనకోట తండాకు సంబంధించిన పలువురు గ్రామస్తులు ఇప్పటికే ప్రజావాణిలో జిల్లా అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లారు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో భూముల సర్వే చేయించి ఎలాంటి అవకతవకులకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా అర్హులకు మాత్రమే గుర్తించి పట్టాలను అందజేయాలని కోరుతున్నారు.

నేడు హక్కు పత్రాలు పంపిణీ

విద్యుత్‌శాఖ మంత్రి గుంతకంట్ల జగదీశ్‌రెడ్డి నేడు మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కలెక్టరేట్‌లోని ఉదయ ఆదిత్య భవన్‌లో అటవీ భూముల సాగుదారులకు పోడుపట్టాలను పంపిణీ చేయనున్నారు. ఇందుకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.

అన్ని విధాలా ఆదుకుంటాం

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



బిక్షాల శ్రీను కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తెలిపారు. జిల్లాలోని కనగల్ మండలం బోయినపల్లి గ్రామానికి చెందిన బిక్షాల శ్రీను(26) విద్యుత్ కార్మికుడిగా పనిచేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ఘాతానికి గురై శనివారం మరణించాడు. ఆదివారం నల్లగొండ వైద్యకళాశాల ఆస్పత్రి మార్చురిలో ఉన్న భౌతిక దేహాన్ని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంటా జిల్లా గ్రంధాలయ చైర్మెన్ రెగట్టే మల్లిఖార్జునరెడ్డి, బోయనపల్లి సర్పంచ్ కారింగు యాదయ్య, బుడమర్లపల్లి సర్పంచ్ కారింగు జానయ్య, స్థానిక నాయకులు ఉన్నారు.

అమీన్‌బీకి నివాళులు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రహీం ఖాన్ మాతృ మూర్తి అమీన్ బీ శనివారం రాత్రి నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో మరణించారు. ఆమె మృతదేహానికి ఆదివారం విజయ డైరీ చైర్మెన్ సోమ భరత్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మెన్ రేగట్టే మల్లికార్జునరెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

తాటి, ఈత వనాలను పరిరక్షించుకోవాలి

నవతెలంగాణ-మర్రిగూడ



కల్లుగీత వృత్తి పరిరక్షణకోసం తాటి, ఈత వనాలు విరివిగా పెంచడంతో పాటు ఇప్పటికే ఉన్న చెట్లను పరిరక్షించుకోవాలని రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్ అన్నారు. ఆదివారం మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో ఆరు ఎకరాల విస్తీర్ణంలో గల ఈత చెట్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈత చెట్ల ఆరు ఎకరాల్లో గల ఈత వనానికి రోడ్డు సౌకర్యంతో పాటు, చుట్టూ ఫినిషింగ్ కూడ చేయిస్తానని, అదేవిధంగా ఉపాధి హామీ కార్యక్రమం ద్వారా ఈత వనంలో పెరిగిన ఇతర కలప చెట్లను తొలగించేందుకు అధికారులతో మాట్లాడుతానని సొసైటీకి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లెంకలపల్లి గ్రామానికి వచ్చిన పల్లె రవికుమార్‌ను గౌడ సంఘం నాయకులు, సొసైటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్, లెంకలపల్లిగౌడ సంఘం అధ్యక్షులు అయితగోని పాపయ్య, కల్మెర రాములుగౌడ్, అయితగోని వెంకన్నగౌడ్, యాదగిరిగౌడ్, అయితగోని మల్లయ్యగౌడ్, బోడ అంజయ్యగౌడ్, బుర్కల లక్ష్మయ్యగౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

హిమవంశీకి సన్మానం



నవతెలంగాణ-చండూరు

మండలంలోని శిర్ధపల్లి గ్రామ వాస్తవ్యులు డాక్టర్ దామెర యాదయ్య నిర్మల దంపతుల కుమారుడు ఐఏఎస్‌గా సెలక్ట్ అయిన దామెర హిమావంశీకి, వారి తల్లిదండ్రులకు శిర్ధేపల్లి గ్రామ సర్పంచ్ మరెడ్డి శ్రీదేవి నర్సిరెడ్డి ఆదివారం ఆ గ్రామంలో శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ..ఐఏఎస్ సెలెక్ట్ అవడం శీర్ధపల్లి గ్రామానికి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుర్రం గీత వెంకటరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

చండూరు ఎస్సైగా సురేష్

నవతెలంగాణ-చండూరు



చండూరు ఎస్సైగా ఉప్పు సురేష్ ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన గట్టుప్పల్ ఎస్సైగా విధులు నిర్వహించి చండూరుకు బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై నవీన్‌కుమార్ సిఐగా ప్రమోషన్‌పై నాంపల్లి మండలానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ చండూరు మండల పరిసర ప్రాంతాల ప్రజలు లాండ్ ఆర్డర్‌గా ఏ సమస్యలు ఉన్న తనవంతుగా కృషి చేస్తానన్నారు. శాంతి భద్రత విషయంలో రాజీపడేది లేదని తెలిపారు.

మెగా హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఐఎంఏ నీలగిరి అధ్వర్యంలో ఆవోగావ్ చాలన్ కార్యక్రమంలో భాగంగా మూషంపల్లి గ్రామంలో శ్రీ సత్యవతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపులో 200 మందికిపైగా హాస్పిటల్ వైద్యులు వివిధ టెస్టులను చేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, శ్రీ సత్యవతి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్ రామ్మోహర్, డాక్టర్ సంపద, అశ్విని పిల్లల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వినోద్‌కుమార్, లయన్స్ క్లబ్ డైమండ్ ప్రెసిడెంట్ పాపిరెడ్డి, అశోక్‌రెడ్డి, లయన్స్ క్లబ్ ఎస్‌పీటీ ప్లాటినమ్ ప్రెసిడెంట్ శ్రీనివాసాచారి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



భూమి ఆక్రమణ విషయమై పిర్యాదు చేసిన తనపై మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని నిడమనూరు ఎస్సై శోభన్‌బాబు అమర్యాదగా మాట్లాడడాని, ఎస్సైపై పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన దిద్దకుంట్ల శంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మిర్యాలగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంకర్‌రెడ్డి మాట్లాడుతూ నిడమానూరు మండలం ముప్పారం గ్రామంలో తనకు 20ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా అందులో 15గుంటల భూమి ఆక్రమణకు గురైంది. ఈ విషయమై సర్వే రిపోర్ట్ ఆధారంగా, తన హద్దు రాళ్ల తొలగించిన చీదళ్ల నర్సయ్య తదితరుల పై గత నెల 19న నిడమానూరు ఎస్సైకి పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇదే విషయమై ఎస్సైని కలిసేందుకు వెళ్లగా భూతులు తిట్టి పొలంలోకి వెళితే కాళ్ళు విరగ్గొడత అని బెదిరించినట్లు ఆరోపించారు. ఇదే విషయాన్ని ఎస్పీ, ఏడీజీ స్థాయి అధికారులకు పిర్యాదు చేసినా పట్టించు కోలేదన్నారు. అంతే కాకుండా కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ కాపీ ఇచ్చిన రెండు రోజులకు జూన్ 30న తన ప్రమేయం లేకుండా కేసు రాజీ కుదుర్చుకున్నట్లు తన సెల్‌కి మెస్సేజ్ పంపినట్లు వాపోయారు. బాధితుడిని, సీనియర్ సిటిజెన్‌ని అయిన తన పట్ల అవమానకరంగా మాట్లాడిన ఎస్సైపై చర్యలు తీసుకోవాలని, సర్వే రిపోర్ట్ ప్రకారం తన భూమికి హద్దులు ఏర్పాటు చేసి న్యాయం చేయాలని శంకర్‌రెడ్డి కోరారు.

గోపాల్‌రెడ్డి, రవికుమార్ జన్మదిన వేడుకలు

- హాజరైన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నాగార్జునసాగర్ నియోజకవర్గం గుర్రంపూడ్ మండల కేంద్రంలోని ఓల్డ్ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి, గుర్రంపూడ్ జెడ్పీటీసీ గాలి రవికుమార్‌గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి హాజరై నాయకులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక నియోజకవర్గ నేతలు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు అభిమానుల నడుమ కేకులు కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వీరి జన్మదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీని శాలువాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగర్ మండలం ఎంపీపీ భగవాన్‌నాయక్, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు, వెనిగండ్ల పిఎసిఎస్ చైర్మెన్ కేవీ.రామారావు, టీఆర్ఎస్ నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, వెలగపూడి కరుణాకర్ రావు,గుర్రం పోడు సర్పంచ్ సయ్యద్ మియా, ఉప సర్పంచ్ పగిళ్ల లాలయ్య, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రావుల పాటి భాస్కర్, మండల రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ బల్గోరి నాగేష్ గౌడ్,మాజీ మండల అధ్యక్షులు కిరణ్ కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్లు, స్థలాలు ఇవ్వాలి

- కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్



నవతెలంగాణ-చిట్యాల

ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇంటి స్థలంతోపాటు గృహ లక్ష్మి పథకం కింద ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో శనివారం రాత్రి నిర్వహించిన ప్రజా సంఘాల ఐక్య వేదిక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వాలు ఇండ్ల స్థలాలకు సేకరించిన భూమిని ఇంటి స్థలం లేని పేదలకు పంపిణీ చేయాలని కోరారు. నకిరేకల్ నియోజక వర్గంలో పూర్తి అయిన డబుల్ బెడ్ రూం ఇండ్లు వెంటనే లబ్దిదారులకు పంపిణీ చేయాలని కోరుతూ ఈ నెల మూడో తేదీన నల్లగొండ కలెక్టరేట్ ఎదుట జరిపే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. వీరమళ్ళ వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు కోనేటి రాములు, లోడె విష్ణుమూర్తి, రూపని ఇద్దయ్య, రొండి మారయ్య, బొడ్డు నర్సింహా, మామిడి గణేష్, వీరమళ్ళ శంకరయ్య, మెట్టు చిన్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల చొప్పున స్థలం



ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి కుర్ర సైదనాయక్ అన్నారు. ఆదివారం కలెక్టర్ ముట్టడి కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు, మాజీ ఎంపీటీసీ సర్వయ్య, కుర్ర శివనాయక్, హనుమంతునాయక్, మంగ్య, బిందు, రాంబాబు పాల్గొన్నారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతం

నవతెలంగాణ-నకిరేకల్



ఐఎంఏ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలతో పాటు ఆరోగ్య అవగాహన సదస్సులను విస్తృతం చేస్తామని ఐఎంఏ నకిరేకల్‌శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాపోలు రఘునందన్ పేర్కొన్నారు. డాక్టర్స్ డేను పురస్కరించుకొని శనివారం రాత్రి నకిరేకల్ పట్టణంలో ఓజోన్ హాస్పిటల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సిఎంఈ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ డాక్టర్స్ ఆర్.వీరబ్రహ్మం, చెరుకు సుధాకర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో ముందుకు వెళ్లాలని సూచించారు. క్యాన్సర్ మహమ్మారిని ఎలా నివారించుకోవాలో సూచనలు చేశారు. 17 మందితో ప్రారంభమైన నకిరేకల్ ఐఎంఏలో ప్రస్తుతం 27 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓజోన్ హాస్పిటల్స్ సీఈఓ డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, డాక్టర్లు రంజిత్‌రెడ్డి, సతీష్‌కుమార్, జే.సుదర్శన్‌రెడ్డి, ఐఎంఏ సెక్రటరీ గౌతమ్‌రెడ్డి, ట్రెజరర్ పూర్ణచందర్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనాథ్‌నాయుడు జాయింట్ సెక్రెటరీ సోమ సంతోష్, రవి కిరణ్, రాకేష్, రమేష్‌కుమార్, శ్రీకాంత్, శశాంక కోడె, ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు రాపోలు మంజుల, కే.సుష్మ, జీ.వెంకటరమణ, సోమ సుశ్రుత, దైద సుష్మ తదితరులు పాల్గొన్నారు.

వందేభారత్ రైలు ఆపాలని ఎంపీకి వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మీదుగా వెళ్తున్న వందేభారత్ రైలును మిర్యాలగూడలో నిలపడంతో పాటు పలు సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరుతూ బంజారా ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్‌నాయక్, యాదవ సంఘం మిర్యాలగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగొండి మురళీ యాదవ్ అధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌కు వచ్చిన పార్లమెంట్ సభ్యులు నల్లమాద ఉత్తంకుమర్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. మిర్యాలగూడలో 5 రైళ్ల ఆగేలా చర్యలు తీసుకున్న ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన అనంతరం మాట్లాడుతూ రెండో ప్లాట్ ఫాంపై ఆగుతున్న పలు రైళ్లు ఒకటో ప్లాట్ ఫామ్‌పై ఆగేలా చర్యలూ తీసుకోవాలని, బిబినగర్ నుండి నడికుడి వరకు డబ్లింగ్ మంజూరు చేయించాలని కోరారు. రైల్వే స్టేషన్ నుండి సాగర్ రోడ్డు వరకు రోడ్డు మరమ్మతులు చేయించాలని, రోడ్డు వెంబడి లైట్లు వెలిగేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. దాంతో పాటు మిర్యాలగూడను జిల్లా కేంద్రం చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజన్న, అశోక్, తదితరులున్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

నాగార్జునసాగర్: క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని నందికొండ మున్సిపాలిటీ చైర్పర్సన్ కర్ణ అనూషరెడ్డి అన్నారు. నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని కృష్ణ క్లబ్‌లో ఆదివారం విజయపురి నార్త్ పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను నాగార్జునసాగర్ సర్కిల్ సిఐ ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్, డ్యామ్ ఆర్ఐ భాస్కర్‌తో కలిసి నందికొండ మున్సిపాలిటీ చైర్పర్సన్ కర్ణ అనూషరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ యువత ఆ టలను జీవితంలో ఒక భాగంగా పెట్టుకొని ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని అన్నారు. అనంతరం గెలుపొందిన టీంలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నందికొండ వైస్ చైర్మెన్ మంద రఘువీర్, టీఎన్జీఓ నాయకులు తాజుద్దీన్, మరియ, పోలీస్ సిబ్బంది, వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టాలి

- పట్టాల జారీకి చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



జీఓ 58, 59 కింద అర్హులైన లబ్దిదారుల స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహసీల్దార్ల తో నిర్వహించిన సమావేశంలో జీఓ 58, 59 పై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 మే 31 వరకు జీవో 58 కింద వచ్చిన 4,581 దరఖాస్తులు, జీవో 59 కింద వచ్చిన 6,039 దరఖాస్తులు, మొత్తం కలిపి 10,620 దరఖాస్తులను తహశీల్దార్లు ఆన్‌లైన్, మొబైల్ యాప్ ద్వారా లాగిన్ ఐడి ఏర్పాటు చేసుకొని క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులు, అనర్హుల వివరాలను యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో గతంలో సాంఘిక సంక్షేమ శాఖచే భూసేకరణ జరిగి ఇండ్ల పట్టాలు ఇచ్చిన, ఇవ్వని ఖాళీ స్థలాలకు వెంటనే పట్టాలు జారీకి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో దేవరకొండ ఆర్డీఓ గోపిరామ్‌నాయక్, మిర్యాలగూడ, నల్లగొండ ఇన్‌చార్జి ఆర్డిఓ చెన్నయ్య, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దులు కోరారు. ఆదివారం మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెంలో ఇల్లు లేని పేదలను కలిసి ధర్నాకు రావాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గృహ లక్ష్మీ పథకం కింద మూడు లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించింది ఇంటి నిర్మాణం చేయడానికి అవసరమైన స్టీల్, సిమెంటు ,ఇటుకలు, వర్కర్స్, చార్జీలు పెరిగినందున రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించిన ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలంతో పాటు గృహ లక్ష్మీ పథకం కింద మంజూరు చేయాలన్నారు. ఇల్లు, ఇండ్ల స్థలాలు లేని వారంత నేడు కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో పాల్గొని మా గొంతులో మీ గొంతు కలిపి జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దండు రవి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దండు నాగరాజు, ఐద్వా సంఘం నాయకులు కుమ్మరి పద్మ, దండు పద్మ, పుష్ప, లక్ష్మమ్మ, నరసమ్మ, ఈదమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొండేటి ఆధ్వర్యంలో మాజీ మంత్రులకు స్వాగతం

నవతెలంగాణ-నకిరేకల్



ఖమ్మం జిల్లాలో నిర్వహించే జనగర్జన సభకు వెళ్తున్న మాజీ హోంమంత్రి, సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహలకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారి వెంట భారీ ఖాన్వాయతో ఖమ్మం సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఘన స్వాగతం పలికిన వారిలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, రాష్ట్ర నాయకులు చామల శ్రీనివాస్, పీసీసీ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, నాయకులు జటంగి వెంకటనర్సయ్య, లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, సామ రవిందర్ రెడ్డి, యానాల చంద్రారెడ్డి, యాస కర్ణాకర్‌రెడ్డి, బొప్పని యాదగిరి, పల్‌రెడ్డి ఉపేందర్‌రెడ్డి, ముక్కామల శేఖర్, బడుగుల చంద్రశేఖర్‌యాదవ్, కందాల వెంకట్‌రెడ్డి, యానాల శ్రీనివాస్‌రెడ్డి, లతీబ్ భాయ్, పాలెం వార్డు మెంబర్ ఎలిజాల నాగరాజు, డాక్టర్ రామగిరి వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాలు సిరిగి జ్యోతి ఉన్నారు.

పులకరం కొండయ్యకు ఘననివాళి

చండూర్ : బీఆర్ఎస్ నేత, మాజీ కమ్యూనిస్టు యోధులు పులకరం కొండయ్య దశదినకర్మ ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కమ్యూనిస్టుగా ఉన్నప్పుడు చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నేత మల్లెపల్లి ఆదిరెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాటల వెంకన్న, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి జెరిపోతు ధనంజయగౌడ్, మలిగ యాదయ్య, నాగిల శంకర్, జావిద్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ఆత్మకూరుఎస్ : ఇల్లందులో జరుగు 8వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పీవైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి కోరారు. ఆదివారం మండలకేంద్రంలో మహాసభల విజయవంతం కోసం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పీవైఎల్ ఆవిర్భవించి 35 ఏండ్లవుతున్న సందర్భంగా అనేక సంక్షోభాలను అధిగమించి కొన్ని విజయాలను సాధించిందన్నారు. విప్లవాలకు అనువాలైన పోరుగడ్డ ఇల్లందులో పీవైఎల్ 8వ రాష్ట్ర మహాసభలు జరుపుకుంటున్నట్టు తెలిపారు. మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుండి ప్రతినిధులు, యువతి, యువకులు హాజరవ్వాలని కోరారు. కేంద్రంలోని ప్రధాని మోడీ సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగ యువకులను నట్టేటా ముంచిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలనాయకులు కుంటరవి, దడిగల లింగయ్య, గ్రామ నాయకులు పూసపెలిల జనార్ధన్, కొరివి భరత్, కొమ్ము సంతోష్, కొరివి ప్రవీణ్, కేశబోయిన వేణు, సందీప్, శివ,వేణు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ బాలికలహాస్టల్‌కు ప్రహరీని నిర్మించాలి

సూర్యాపేటకలెక్టరేట్: జిల్లాకేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌కు ప్రహరీని నిర్మించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆ సంఘం రాష్ట్ర నాయకులు కోల శంకర్ 33వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా అఖిల్‌కుమార్ మాట్లాడుతూ సమసమాజ నిర్మాణం, శాస్త్రీయమైన ఉచిత విద్య అందించాలని పోరాటాలు చేస్తూ అమరులయ్యారన్నారు. జిల్లాకేంద్రంలో ఉన్న ఎస్సీబాలికలహాస్టల్‌కు ప్రహరీ లేకపోవడం దారుణమన్నారు. ప్రహరీని ఏర్పాటు చేయాలని ఏడాది నుండి ధర్నాలు, రాస్తారోకోలు, మంత్రి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. దీనిని బట్టి చూస్తే మహిళల పట్ల ప్రభుత్వానికి, అధికారులకు ఎంతచిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు సింహాద్రి,యమున, శివమని,కావ్య కావేరి,అనూష,నవ్య తదితరులు పాల్గొన్నారు.



ఏడాది పాటు అల్పాహారం పంపిణీ చేయడం హర్షణీయం

- కృపాకర్‌ను అభినందించిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సమాజంలో తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో ఏడాది పాటు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు అల్పాహారం కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గండూరి రామస్వామి జానకమ్మ, గండూరి సత్యనారాయణ, జోనాల జ్ఞాపకార్థం బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో సంవత్సరం పాటు స్థానిక ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నిర్వహించనున్న అల్పాహారం కార్యక్రమాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్, బైరు వెంకన్న, పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి శంకర్, 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దేవిరెడ్డి రవీందర్‌రెడ్డి, సెక్రెటరీ రంగు దిలీప్‌కుమార్, ట్రెజరర్ బెజగం ఫణి, బండారురాజా, నూకల వెంకట్‌రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, వాంకుడోతు వెంకన్న, మీలావంశీ, బజ్జూరి శ్రీనివాస్, తెరటపల్లి సతీష్, భోనగిరి విజయ్, మిర్యాలసుధాకర్, గుండాశ్రీధర్, వుల్లి రామాచారి, మంచాల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట



విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్,ప్రయివేట్ విద్యా సంస్థలయాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలోజు మహేష్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద విద్యార్థులు చదువుకుందాం అంటే గ్రామాలలో కొన్ని స్కూలు బంద్ కావడంతో ఎక్కడ దిక్కు లేక ప్రయివేట్ స్కూల్‌కు పోవాల్సిన అవసరం వచ్చిందన్నారు. ఆ కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్లలో ఫీజునియంత్రణ చట్టం లేక విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయని విమర్శించారు. పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు ఫీజు నియంత్రణ చట్టం తేవాలని కోరారు. జిల్లా కేంద్రంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా వ్యవస్థలు పర్మిషన్ లేకున్నా, సొంత భవనాలు లేకున్నా లీజుకు తీసుకున్న భవనాలు సరిగా లేకున్నా విద్యార్థులను అందులో ఉంచి పబ్బం గడుపుతున్నాయని విమర్శించారు. సర్టిఫికెట్లు ఇచ్చే సమయంలో విద్యార్థుల దగ్గర అధిక మొత్తంలో డబ్బులు వసులు చేస్తున్నారని ఆరోపించారు. అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ వ్యవస్థల పైన తగు చర్యలు తీసుకోవాలని ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు తండునగేష్, చరణ్, బత్తుల ప్రవీణ్, ప్రసాద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ ఉపకులాలకు సామాజిక న్యాయం

- ఈనెల మూడో వారంలో హైదరాబాద్‌లో బహిరంగ సభ

తుంగతుర్తి: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ ఉపకులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని, ఈనెల మూడో వారంలో హైదరాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభకు ప్రతి ఇంటికి తాళం వేసి లక్షలాదిగా తరలిరావాలని మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్నమాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం మండలపరిధిలోని రావులపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్,ఎంఎసీప,ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నూతన కమిటీలు ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ మేరకు ఎస్సీ వర్గీకరణ మాదిగల చిరకాల స్వప్నమని, వర్గీకరణకై మాదిగలు అంతిమ పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. వర్గీకరణ నిర్లక్ష్యం పాలకుల పుణ్యమేనని, అమరవీరుల త్యాగాన్ని వృధా కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిదన్నారు. సామాజిక న్యాయాన్ని విస్మరిస్తే వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగ ఫలాలు,రిజర్వేషన్లు,ఎస్సీ లో ఉన్న 59 ఉపకులాలకు జనాభా నిష్పత్తి ప్రకారం, సమాన పంపిణీ, సామాజిక న్యాయం కావాలని ఎంతో సుదీర్ఘకాలంగా చేస్తున్న రాజీలేని పోరాటమని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సమస్యను విస్మరిస్తే అధికారంలోనున్న రాజకీయ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో భారీమూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను, మండల కమిటీ సీనియర్ నాయకులు పోలేపాక అంజయ్య,మండల ఇన్‌చార్జి కొండగడువుల శ్రీనివాస్,తిరుమలగిరి మండలకమిటీ నాయకులు వెంకన్న, గ్రామ అధ్యక్షులు గుండాలతరుణ్, ఉపాధ్యక్షులు వెంకన్న, ప్రధానకార్యదర్శి చింటు,ప్రచార కార్యదర్శి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

7న కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయండి



నేరేడుచర్ల: ఈనెల 7న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి అన్నారు, సోమవారం నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు యారవ శ్రీనివాస్‌తో కలిసి ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులందరూ తమ హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. వెల్ఫేర్ బోర్డులో రూ.1800 కోట్లను కార్మికుల కోసం ఖర్చు చేయాలని కోరారు. వెల్ఫేర్ బోర్డులో నమోదైన భవన నిర్మాణ కార్మికులకు, 60 ఏండ్లు నిండిన ప్రతి కార్మికునికి వెల్ఫేర్ బోర్డు నిధుల నుండి రూ.5 వేల పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. డబుల్‌బెడ్రూం రూమ్ ఇండ్లు,ఇళ్ల స్థలాలు,రేషన్ కార్డులు మంజూరు చేసి,ప్రభుత్వ హామీ మేరకు మోటార్ సైకిళ్ల మంజూరుచేయాలని,పెండింగ్ క్లయిమ్‌లకు నిధులు మంజూరు చేయాలన్నారు. కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 7న జరిగే సూర్యాపేట కలెక్టరేట్‌ఎదుట జరిగే మహాధర్నాకు లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ తమ హక్కుగా భావించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్మికులంతా కలిసికట్టుగా ఉంటేనే ప్రభుత్వం స్పందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల భవన, ఇతర నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఆలోచనల నుంచి పుట్టిందే డయాగ్నస్టిక్స్ హబ్



- డయాగ్నస్టిక్ హబ్ ను ప్రారంభించిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలనుంచి పుట్టిందే తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక మెడికల్ కాలేజీలో డయాగ్నస్టిక్ హబ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వైద్యరంగంలో ముఖ్యమంత్రి కేసీఆర్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. కేసీఆర్ తీసుకున్న చర్యలతో వైద్యరంగంలో తెలంగాణ నెంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. చిన్నచిన్న పరీక్షలకు సైతం పల్లె ప్రాంతాల నుండి పట్టణాల నుండి ప్రయివేట్ డయాగ్నస్టిక్స్ సెంటర్లకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోకుండా ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో కేసీఆర్ తీసుకొచ్చిన టీ డయాగ్నస్టిక్స్ హబ్ సౌకర్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ఈ కేంద్రాలలో 134 వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తారని చెప్పారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో మహిళలు బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ల వంటి బారిన పడుతుండటాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్, క్యాన్సర్లను ముందుగా గుర్తించే మమోగ్రఫీ టెస్టులను కూడా తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్ హబల్‌లో అందుబాటులోకి తెచ్చామన్నారు. ఏ చిన్న అనుమానం వచ్చిన మహిళా సోదరీమణులు తమ గ్రామాల్లో పట్టణాల్లో ఉండే ఆశావర్కర్లను సంప్రదించి మమోగ్రఫీ స్క్రీనింగ్ టెస్ట్‌ను చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. క్యాన్సర్లైన ముందుగా గుర్తిస్తే తగిన చికిత్స ద్వారా నివారించవచ్చన్న మంత్రి ప్రభుత్వం కల్పించిన ఈ సౌకర్యాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రజలు ముఖ్యంగా మహిళ సోదరీమణులు వినియోగించుకోవాలని కోరారు. పల్లె దవాఖాన, బస్తీ దవాఖాన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులు వైద్య సిబ్బంది ప్రజాప్రతినిధులు తెలంగాణ డయాగ్నిసిక్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా కేంద్రానికి రాకుండానే 134 వైద్య పరీక్షలు.

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు సూర్యాపేట జిల్లా కేంద్రానికి రాకుండానే టీ డయాగ్నస్టిక్స్ సేవలను వినియోగించుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు. అనారోగ్యం చేసిన క్రమంలో ప్రజలు తమకు అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో శాంపిల్స్ సరిపోతుందన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొబైల్ వాహనాలు ప్రజలు ఇచ్చిన శాంపిల్స్‌ని జిల్లాకేంద్రంలోని మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన తెలంగాణ డయాగ్నస్టిక్స్ అత్యాధునిక ల్యాబ్ తీసుకొచ్చి ఇక్కడ పరీక్షలు నిర్వహించిన అనంతరం రిపోర్టును సంబంధిత ప్రాథమికకేంద్రాలకు చేరవేస్తారని తెలిపారు. ప్రజలకు ఏదైనా అనారోగ్య కారణాలు ఉంటే సంబంధిత వైద్యులు రిపోర్టులను బట్టి తెలియజేస్తారని తెలిపారు. ప్రయివేట్ ఆస్పత్రులకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోకుండా, ప్రజలందరూ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

మురుగు తొలిగేనా?

- మురుగునీటితో తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలు
- కలెక్టర్ వచ్చి చూసి వెళ్లినా పరిష్కారానికి నోచనివైనం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు సమన్వయం లేకపోవడం చిత్తశుద్ధి లేకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటున్నాయి. గ్రామస్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలు కూడా పరిష్కరించలేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు తమకేమీ పట్టనట్లు మొహం చాటేస్తున్నారు. దీంతో ఈ సమస్యను పరిష్కరించేదెవరు తెలవక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. మండలకేంద్రంలోని బస్టాండ్ సమీపంలో కొందరు ప్రయివేట్ వ్యక్తులు నాలాను పూడ్చివేయడంతో మురుగునీరంతా చేరి దుర్గంధం వెదజల్లుతుంది. ఎండాకాలంలోనూ నీరంతా వీధుల్లో ఇండ్ల ముందుకు చేరి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్య పరిష్కారానికి స్థానికులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోకపోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇటీవల మార్చిలో కలెక్టర్ వెంకట్రావు మండలకేంద్రాన్ని సందర్శించి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నది. మండలపరిధిలోని కందగట్ల గ్రామంలోనూ కొందరు నాలాను ఆక్రమించి మొరం పోయడంతో నీరు వెళ్లే మార్గం లేక ఇటీవల కురిసిన వర్షానికి ఇండ్లన్నీ జలమయమయ్యాయి. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే వర్షాకాలంలో తమ పరిస్థితి ఏమిటని అక్కడ ప్రజలు ఆందోళన చేసిన సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రజాప్రతినిధులు విముకత చూపుతున్నారని జిల్లా అధికారులు ఆదేశించిన పరిష్కారంతో మండల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు మురుగునీటి సమస్యకు పరిష్కారం చూపి తమ ఇబ్బందులు తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 40 రజక వృత్తిదారుల కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సలీం, సీనియర్ నాయకులు శేషు, రఫీ, పసుపులేటి నాగరాజు, నరేష్, వీరబాబు, రాములు, సైదులు, వెంకటనారాయణ, రమేష్, భాస్కర్, నర్సి, జానకి, సీతమ్మ, నాగమణ తదితరులు పాల్గొన్నారు

ఎంపీపీ భిక్షంకు మంత్రి పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



సూర్యాపేటలోని డాక్టర్ రమేష్ ఆర్థోపెటిక్ ఆస్పత్రిలో తొంటి నరానికి శస్త్ర చికిత్స చేపించుకొని చికిత్స పొందుతున్న ఎంపీపీ నెమ్మది భిక్షంని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆదివారం ఆస్పత్రికి వచ్చి పరామర్శించారు. పరామర్శించిన వారిలో సూర్యాపేట జెడ్పీటీసీ జీడి భిక్షం, నాయకులు మామిడి అంజయ్య, పిఏసిఎస్ చైర్మెన్ వెన్న సీతారాంరెడ్డి, సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి, ఏపీఎం అజయ్, నెమ్మాది వీరబాబు, ఎంపీపీ కుటుంబ సభ్యులు స్వరూప, తదితరులు ఉన్నారు.

మానవ హక్కుల పట్ల అవగాహన కల్గివుండాలి



- నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్

నవతెలంగాణ-నాగారం

మానవ హక్కుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్, సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా సోషల్ జస్టిస్ జాయింట్ సెక్రటరీగా ఈటూర్ గ్రామానికి చెందిన పొర్ల నాగరాజు, నాగారం మండలం అధ్యక్షునిగా వర్ధమానుకోట వాసి వంగూరి సుదర్శన్‌లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ మానవ హక్కుల గురించి విద్యార్థులు, యువత లో ముఖ్యంగా ప్రజలలో అవగాహన కల్పించి నియోజకవర్గం, మండలంలలో పూర్తిస్థాయి కమిటీలు వేసి విద్య, వైద్య ఆరోగ్యం, న్యాయ, రెవెన్యూ, సమస్యలపై స్పందించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికోబడిన సభ్యులు నాగరాజు, సుదర్శన్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్‌కు కృతజ్ఞతులు తెలిపారు. అదేవిధంగా తమకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిగా స్థాయిలో నిర్వర్తిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ మాచర్ల శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా జాయింట్ సెక్రెటరీ గాదెకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్ట్ రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



- సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాలలో పనిచేస్తున్న ట్రాన్స్‌ఫోర్ట్ రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్‌నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన మేళ్లచెరువు అప్పి ఆటో వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వివిధ రంగాలలో పనిచేస్తున్న ట్రాన్స్‌ఫోర్ట్ కార్మికులు రోజురోజుకు పెరుగుతున్న డీజిల్, పెట్రోల్, నిత్యవసర వస్తువుల ధరల వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ రోడ్లమీద ఆటో నడిపే పరిస్థితి లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌ఫోర్ట్ రంగ కార్మికులకు నెలవారీగా నిరుద్యోగ భృతిని కల్పించాలని, కార్మికుల పిల్లలకు ఉచిత విద్య, వైద్యం కల్పించాలని, ఉండడానికి ఇల్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, వారి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సీఐటీయూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, నరేష్, రాజశేఖర్, వినోద్, జబ్బార్, ఇమామ్, భాష, తదితరులు పాల్గొన్నారు.

కార్గిల్ యుద్ధ వీరుడు గోపయ్యచారి త్యాగం చిరస్మరణీయం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



భారత్ పాక్ మధ్య జరిగిన కార్గిల్ యుద్ధంలో అమరుడైన లాన్స్ నాయక్ పీ.గోపయ్యచారి త్యాగం చిరస్మరణీయమని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని లారీ అసోసియేషన్ సమీపంలో జాతీయ రహదారిపై ఇండియన్ వేటరన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్గిల్ యుద్ధ వీరుడు లాన్స్ నాయక్ గోపయ్య చారి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. శత్రువులు దేశ సరిహద్దులు దాటి రాకుండా సరిహద్దుల్లో నిలబడి పహారా కాసి దేశ ప్రజలకు కంటికి రెప్పలా కాపాడుతున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేమన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన సైనికుల కుటుంబాల కు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలబడిందన్నారు. ప్రాణ త్యాగంతో గోపయ్యచారి రాష్ట్ర పేరు ప్రఖ్యాతులను ప్రపంచవ్యాప్తంగా చాటారని కొనియాడారు. గోపయ్యచారి ఆశయాలను సాధించాలన్నారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వెటర్నర్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వెటర్నర్ అసోసియేషన్ సభ్యులు, గోపయ్య చారి కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

4న ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈ నెల 4వ తేదీన శరత్ లేజర్ కంటి హాస్పిటల్ వరంగల్ వారిచే ఉచిత కంటి వైద్యం శిబిరం ప్రభుత్వ రిటైర్ ఉద్యోగుల సంఘం ఆఫీసులో నిర్వహించనున్నట్లు రిటైర్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు చెన్నా సోమయ్య కొప్పుల వీరారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మేళ్లచెరువు మఠంపల్లి మండల వారి కూడా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యోగస్తులకు రిటైర్ ఉద్యోగస్తులకు, వారి మీద ఆధారపడ్డ వారికి ఈహెచ్ఎస్ హెల్త్ కార్డు ఉన్నవారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైతే ఆపరేషన్లు కూడా చేస్తారని తెలిపారు.



ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నూతన కమిటీల ఎన్నిక

నాగారం: నాగారం మండలం డి.కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలైన ఎన్ఎస్యూఐ, యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండం మల్లేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మోదాల విజయ్, దండోలు రాజు, ఉపాధ్యక్షులు పడిశాల రఘు, గుండెబోయిన మహేష్, ప్రధానకార్యదర్శి పెరుమాళ్ళ సృజన్, గైగుళ్ల నవీన్, తదితరులు కార్యవర్గంగా ఏనుకోబడ్డారు. ఈ సందర్భంగా వారు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోరకు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు గైగుళ్ల నాగయ్య, దేవరకొండ మల్లయ, కాసంబిక్షం, సంపేట యాకయ్య, వెంకటనర్సు, ప్రకాష్, అంజయ్య, కిరణ్, సురేందర్, నరేందర్, సతీష్, గిరి, వెంకన్న, నవీన్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ బదిలీలు,ప్రమోషన్ల బాధ్యత ప్రభుత్వానిదే

సూర్యాపేట: కోర్ట్ స్టేను వెకేట్ చేయించి ఉపాధ్యాయ బదిలీలు,ప్రమోషన్లు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలలలో పారిశుధ్య కార్మికుల నియామకం చేయాలన్నారు. మధ్యాహ్నభోజన కార్మికులకు పెంచిన గౌరవవేతనం వెంటనే అందజేయాలని పేర్కొన్నారు. పర్యవేక్షణ అధికారులు,సబ్జెక్ట్ టీచర్లు లేక పాఠశాలల పాలన,బోధన కుంటుపడ్డాయన్నారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తెలిపారు. పీఆర్సీ కమిటీ వేసి రిపోర్ట్ వచ్చే లోపు ఐఆర్.ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ.రావు, జిల్లా కార్యదర్శులు సిద్ధిఖ్‌పాషా, బి.క్రాంతికుమార్, సీనియర్ సభ్యులు జె.అబ్రహం, ఆర్.సుధాకర్, ఎన్.వెంకన్న,వై.చంద్రశేఖర్‌రెడ్డి, ఏ.రాంసింగ్, పి.భిక్షం,పి.వీరాంజనేయులు, ఎం.జానయ్య,బి.దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులను గౌరవించాలి

నవతెలంగాణ-రామన్నపేట

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి గౌరవించాలని తెలంగాణ ఉద్యమకారులఫోరం మండల మహిళా అధ్యక్షురాలు భీంపాక ఉమా ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్‌ను ఉమా సత్కరించారు.రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని తెలిపారు.

చిన్నారులను ఆశీర్వదించిన వేములవీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని శోభనాద్రిపురం గ్రామానికి చెందిన అభిమాని రుపాని భిక్షపతి చిన్నారుల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలనాయకులు అక్రమ్, గొలుసులప్రసాద్, కొమ్ము శేఖర్, అలకుంట్లరాజు, వైద్యంసాయి, రాపోలుఉపేందర్, మాంద్రనరేష్, ఏటెల్లిపరమేష్, రేఖమహేష్, పల్లపు రవి, శివరంజన్ పాల్గొన్నారు.



మార్కెట్ వైస్‌చైర్మెన్ శ్రీనివాస్‌కు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో మున్నూరు కాపుసంఘం భవనం ఆవరణలో ఇటీవల ఆలేరు మార్కెట్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మున్నూరుకాపు సంఘం రాష్ట్ర నాయకులు పోరెడ్డి శ్రీనివాసులును ఆ సంఘం సభ్యులు ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. పూలబొకే అందజేసి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం పట్టణఅధ్యక్షులు ఎలగల స్వామి, ప్రధాన కార్యదర్శి ఎలగల అంజయ్య, కోశాధికారి పత్తి రాములు, ఉపాధ్యక్షులు తోటబాలరాజు, గౌరవ సలహాదారుడు చిరిగి శ్రీనివాస్, ఎలగల చంద్రమౌళి, గాండ్ల రమేష్, జంగిటియాదగిరి, కిషోర్, రాజు, శ్రీను, జగన్ , భాస్కర్, మహేందర్, పాపయ్య, రమేశ్, పి.ప్రసాద్,ఎం.బాలరాజు, ఎస్.మహేందర్, భుజలింగం, రాము, శ్రీకాంత్, బి.రమేష్, టీ.రాము, టీ.యాదగిరి,సీహెచ్. కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ శ్రీనివాస్‌కు దళితరత్న అవార్డు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కుంకుడుపాముల గ్రామానికి చెందిన ఉస్మానియా విశ్వవిద్యాలయం జేఏసీ నాయకులు వలిగొండ శ్రీనివాస్‌కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రతిష్టాత్మక దళితరత్న అవార్డును తెలంగాణ రాష్ట్ర డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132 ఉత్సవ కమిటీ, తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ బండ శ్రీనివాస్, ఉత్సవ కమిటీ వైస్‌చైర్మెన్ సంగీతం రాజలింగంలు ఆదివారం సంక్షేమ భవన్ మాసబ్‌ట్యాంక్ హైదరాబాద్‌లో అవార్డును ప్రదానం చేశారు.రాష్ట్రంలో ఉన్న బడుగు, బలహీన వర్గాల విద్యార్థిని, విద్యార్థులకు, ఎంతోమంది నిరుపేదలకు, దళిత బహుజనులకు చేస్తున్న సహాయాన్ని గుర్తించి ఈ ఉత్సవ కమిటీ అవార్డులు ప్రదానం చేస్తారు.అలాంటి అవార్డు శ్రీనివాస్ పగడం పట్ల గ్రామసర్పంచ్ బొక్క యాదిరెడ్డి, సామజికకార్యకర్త వేములసైదులుతో పాటు గ్రామ ప్రజలు, కుటుంబసభ్యులు, స్నేహితులు అభినందించారు.

నేడు గురుపౌర్ణమి మహోత్సవం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో షిరిడి సాయిబాబా ఆలయంలో సోమవారం గురు పౌర్ణమి మహోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్టు ఆ అలయ కమిటీ చైర్మెన్ సముద్రాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కామెంట్ కారి అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు.భక్తులకు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గురు పౌర్ణమి వేడుకలను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



ఎమ్మెల్యేను కలిసిన గోపరాజుపల్లి గ్రామస్తులు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని గోపరాజుపల్లి గ్రామస్తులు ఆదివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని కలిశారు.వేములకొండ మూసి పెద్దకాలువ తలుపుల నుండి నాందేం చెరువు వరకు కాలువ నిర్మాణం, గుర్రపుడెక్కఆకు తొలగించుటకు ఎమ్మెల్యేని కోరగా తన సొంత నిధులతో ఇటాచిలను ఏర్పాటు చేసి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామంలో మరొక కొత్త వాటర్‌ఫిల్టర్ ఏర్పాటుకు, కమ్యూనిటీ భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.రూ.10 లక్షలతో సీసీరోడ్డు పనులు, నూతన స్ట్రీట్‌లైట్స్ ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కీసర్ల ఉపేంద్రసత్తిరెడ్డి,పాశం మహేందర్‌రెడ్డి,మేడి పరమేష్, సంగిశెట్టి చంద్రయ్య, వల్లపు లింగస్వామి,సంగపాక భిక్షపతి, వొత్కూరు శ్రీరాములు, కేతంయాదయ్య, నలిగంజిఎల్లయ్య,పాపయ్య, భిక్షపతి,గాజుల వెంకటేశం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేడు చేనేత పథకాలపై సమీక్ష

నవతెలంగాణ-రామన్నపేట

చేనేత, జౌళిశాఖ ఏడీ ఆఫీస్ ఆధ్వర్యంలో ఈనెల3న ఉదయం 11.30 గంటలకు, రామన్నపేట మండలకేంద్రంలోని టీటీడీ కల్యాణమండపం ప్రక్కన రైతువేదికలో చేనేత, పవర్‌లూమ్ పొదుపు పథకం (త్రిఫ్ట్ ఫండ్), చేనేత మిత్ర, చేనేత బీమా ఇతర పథకాలపై సమీక్షా సమావేశం ఉంటుందని టేరి కాటన్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు జేల్లా వెంకటేష్ ఆదివారంలో పేర్కొన్నారు.సమీక్షా సమావేశానికి చేనేత వృత్తిదారులు, చేనేత, పవర్‌లూమ్ కళాకారులు, లబ్దిదారులు తప్పనిసరిగా సమీక్షా సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నేడు ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈనెల 3న తేదీన ప్రజాసంఘాల వేదిక ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ ముందు పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలివ్వాలని కోరుతూ ధర్నా నిర్వహించనున్నట్టు జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ తెలిపారు.ప్రభుత్వ భూమిలో 120 గజాలు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ రూమ్ కట్టిన చోట పంపిణీ చేయాలని కోరుతూ ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయానికి వివిధ గ్రామాల నుంచి అందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు.



మృతిరాలి కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-అడ్డగూడూర్

మండలకేంద్రానికి చెందిన వేముల ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.విషయం తెలుసుకున్న టీవీయూవీ వ్యవస్థాపక అధ్యక్షులు బాలెంలసైదులు వారి కుటుంబసభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కూరాకులయాదగిరి, తుప్పతి బీరప్ప,చిన్నంరాములు,మేకలపవన్,కందుకూరి నరేష్,కందుకూరి సాగర్,బాలెంల జీవన్,పోలేపాక ఉప్పి,నాగులపల్లిపాండు, నాగులపల్లిలక్ష్మణ్, మెతుకుభిక్షం,మందులవెంకటేశ్,మానుపాటి అంజయ్య, పులిపలుపులవరుణ్, సకినాల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయండి



నవతెలంగాణ-తుర్కపల్లి

కలెక్టరేట్ ఎదుట సోమవారం నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం కోరారు.మండలకేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా సంఘాల సమావేశం కొక్కొండ లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఇండ్లు, ఇళ్ల స్థలాలు లేని పేదలకు 125 గజాల స్థలం ప్రభుత్వ భూముల్లో కేటాయించి, ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడిచిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అసంపూర్ణంగానే ఉన్నాయని కొన్ని పూర్తయిన నాణ్యత లేదన్నారు.షరతులు లేకుండా 57 ఏండ్లు నిండిన వృద్ధులందరికీ పింఛన్లు ఇవ్వాలని కోరారు.ఒక్కో నియోజకవర్గానికి 30 వేల ఇండ్లు ఇవ్వాలని, ప్రభుత్వ భూముల్లో ఇండ్లు కట్టుకున్న పేదలకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వ భూముల్లో ఇండ్లు నిర్మించుకున్న పేదలపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, రైతుసంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, వ్యవసాయ కార్మికసంఘం మండలాధ్యక్షుడు తలారి మాతయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ తూటివెంకటేశం,గడ్డమీది నర్సింహులు, గుండెబోయిన వెంకటేశం, సిల్వర్ పెంటయ్య పాల్గొన్నారు.

గుండాల: అర్హులైన నిరుపేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు,ఇండ్ల నిర్మాణం కోసం రూ.5 లక్షలివ్వాలని, ప్రభుత్వ బంచరాయి పోరంబోకు భూములను పేదలకు పంచాలని ప్రజాసంఘాల పోరాట వేదిక అధ్వర్యంలో నేడు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాలో అధిక సంఖ్యలో వ్యవసాయ కార్మికులు పాల్గొనాలని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి కోరారు.మండలం గుండాల రెవెన్యూ శివారు సర్వే నెం.168లో ప్రభుత్వ భూమిని సేద్యం చేస్తున్న పేదల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు



కట్టించి ఇస్తామని చెప్పి, ఇప్పటి వరకు గుండాల మండలంలో ఏ ఒక్కరికీ ఇచ్చిన పాపాన పోలేదన్నారు.మోడీ ప్రభుత్వ విధానాలతో నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య పేదలకు అందనంత ఎత్తుకు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.రూ.400 గ్యాస్ ధర రూ.1200లకు పెంచి,సబ్సిడీ ఎత్తేసి,మోడీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.లక్షలాది మంది పేదలు,కార్మికులు ఇండ్లు,ఇండ్ల స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎన్నికలకు ముందు సీఎంకేసీఆర్ ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారని అమలుచేయడాన్ని విస్మరించారన్నారు.ఈ సమావేశంలో చాగంటి కుమార్, అన్నెపర్తి యాదగిరి,శోభ, మల్లేష్ భాగ్యమ్మ,సుగుణ,పాండమ్మ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్: ఇండ్లు, ఇండ్లస్థలాల కోసం సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్ కోరారు.ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గ నవీన్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటేశ్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని పేదల కోసం ఆర్భాటంగా తీసుకొచ్చిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పథకం సక్రమంగా అమలుచేయలేదని విమర్శించారు. అనేక మంది పేద ప్రజలు ఇంటి నిర్మాణాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నా ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఇప్పటికీ పేదోడి ఇంటి కళ కళగానే మిగిలిపోయిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలుచేయకుండా మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.అర్హులైన పేదలకు ఇండ్లు ఇవ్వాలని, ఇండ్ల స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలివ్వాలని డిమాండ్‌చేశారు.ధర్నాకు పేదలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, ఎమ్‌డి.ఖయ్యూమ్, జిల్లా సహాయకార్యదర్శి చెన్న రాజేశ్, జిల్లా కమిటీ సభ్యులు దేప రాజు, ఎమ్‌డి.సలీమ్, బండారు శ్రావణ్, రత్నం శ్రీకాంత్, సుర్కంటి బలరామ్‌రెడ్డి, గండని లక్ష్మీపతి పాల్గొన్నారు.

సమసమాజ స్థాపన కోసం ఉద్యమించిన కోలాశంకర్

నవతెలంగాణ-ఆలేరురూరల్



దోపిడీ లేని సమసమాజ స్థాపన కోసం నూతన ప్రజాసామిక విప్లవ వెలుగులో శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమించిన విద్యార్థి అమరుడు కోలాశంకర్ చిరస్మరణీయుడని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల భిక్షపతి అన్నారు.
ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో కోలా శంకర్ 33వ వర్ధంతి సందర్భంగా అమరవీరుల దిమ్మెపై పీడీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ప్రవీణ్ జండా ఆవిష్కరణ చేశారు.అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. అనంతరం భిక్షపతి మాట్లాడుతూ దేశంలో దోపిడీ అసమానతలతో ప్రజలు నలిగిపోతున్నారని, ఇది చూసి చెల్లించిన కోలశంకర్‌లాంటి ఎందరో వీరులు పేదప్రజల కోసం తన ప్రాణాలను అర్పించార న్నారు.వారి ఆశయ సాధన కోసం ఉద్యమించినప్పుడే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని కొనియాడారు.గడ్డం నాగరాజు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరిసహదేవ్, అడవయ్య, నాయకులు సోమయ్య, బాలమల్లేష్, మోతిలాల్,మారుజోడు సిద్దేశ్వర్,పైసా రాందాస్ ,కొంగరి యాదమ్మ,కోలా సోములు, కోలా క్రాంతి, మామిడాల భాను, నాయకులు ఎం.మహేష్, బండి బాలరాజ్,బండి నరేష్,మాటూరు అఖిల్, ధర్మ, రాజేష్ని, పీవైఎల్ కార్యదర్శి ఎలగందులసిద్ధులు, నాయ కులు నేరేడుస్వామి,అంజిరెడి ,కుర్ర సర్వన్ తదితరులు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్: విద్యార్థుల సమస్యల కోసం నిత్యం పోరాటాలు చేసి, ఆ పోరాటంలో తన ప్రాణాలు అర్పించిన ఉద్యమ కెరటం కోలా శంకర్ అని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజాడి కుమార్, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు ఆర్.ఉదయ్ అన్నారు. ఆలేరు పట్టణంలో ఆదివారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు కోలా శంకర్ 33వ వర్ధంతి సందర్భంగా, ఎస్.టీ. హాస్టల్లో కోలాశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జార్జిరెడ్డి స్ఫూర్తితో ప్రగతిశీల ఉద్యమాల బాటపట్టి, చదువుకునే రోజుల్లో విద్యార్థి సమస్యలపై, ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజుల వసూళ్లపై, ప్రభుత్వ విద్యాలయాల్లో వసతులపై, హాస్టల్ సమస్యలపై నిత్యం పోరాటాలు చేసి, ఆలేరు ప్రాంతానికే పరిమితం కాక రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి పోరాడాడని గుర్తు చేశారు. విద్యార్థులను బానిసలుగా మార్చే విద్య వద్దనీ ప్రశ్నించేతత్వం నేర్పే శాస్త్రీయ విద్య కావాలని, ఆ దిశగా ఎన్నో పోరాటాలు చేశారన్నారు. అన్నారు. కోలా శంకర్ తన వ్యక్తిగత జీవితం, తన కుటుంబం వరకు పరిమితం కాకుండా,ప్రజలే కుటుంబంగా బతికిన వాడనీ కొనియాడారు. శంకర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శివాజీ, గౌతమ్, శివమణి, తేజ, అఖిల్, సిద్ధు, ప్రవీణ్, లింగన్న, సన్నీ,రాంచరణ్,అరవింద్, నవీన్, వినయ్,హేమంత్ పాల్గొన్నారు.



అఖిలభారత కో-ఆపరేటివ్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న నల్లగొండ డీసీసీబీ చైర్మెన్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అఖిలభారత కో-ఆపరేటివ్ కాన్ఫరెన్స్ సమావేశాలు ఢిల్లీలో రెండు రోజుల నుంచి నిర్వహించగా ఆదివారం నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి హాజరయ్యారు.కో-ఆపరేటివ్ సొసైటీలో తీసుకోవాల్సిన పలు అంశాల గురించి సంబంధిత శాఖ అధికారులతో మంత్రులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.



విద్యాశాఖ మంత్రిని కలిసిన ఇంజమహేశ్

రాజపేట : ప్రయివేట్ పాఠశాలలో కాలేజీలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంఈఎఫ్ మండల కన్వీనర్ ఇంజ మహేష్ ఆదివారం మంత్రి, సబిత ఇంద్రారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా నాయకులు, మంచాలలింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జనగర్జనకు తరలివెళ్లిన భువనగిరి నాయకులు

నవతెలంగాణ-భువనగిరి



ఖమ్మంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే జనగర్జన సభను విజయవంతం చేయడం కోసం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం నుండి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ నియోజవర్గ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆదివారం తరలివెళ్లారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక పరిపాలనతో ప్రజలు విసుగుచెంది తెలంగాణ రాష్ట్ర ప్రతిపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా నుండి 1360 కిలోమీటర్ల పాదయాత్రతో కాలినడకతో పల్లెపల్లెనా, తండాలలో, గూడాలలో,కర్మాగారాలలో, దళిత వాడలలో ప్రజల ఇబ్బందులను తెలుసుకున్నారన్నారు.ప్రజా కంటకపాలనను చరమగీతం పాడడం కోసం ఖమ్మం నగరంలో ముగింపు పాదయాత్ర జనగర్జన సభ ద్వారా కాబోయే ప్రధానమంత్రి రాహుల్‌గాంధీ సభతో ప్రజలను చైతన్యం చేసి రానున్న శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌ను గెలిపిస్తామన్నారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్, దర్గాయి హరిప్రసాద్, షేక్ మదార్‌పాషా, బబ్లూ,గోదా, రాహుల్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు డాకూరి ప్రకాష్, మాదాస్ గోవర్ధన్, బెండే లాల్‌రాజ్, పులిగళ్ల బాలయ్య, ముత్యాల మనోజ్ పాల్గొన్నారు.



సాగుపనులలో సామేలు ముందంజ

అడ్డగూడూరు: సాగుపనులలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ మందుల సామేలు ఆదివారం కూలీలతో కలిసి వరినాట్లలో నిమగ్నమ య్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈఏడాది అనావృష్టి వల్ల ఆందోళన చెందుతున్నారన్నారు.మంచి మెలుకువలతో పంటలు పండించాల న్నారు.గత యాసంగిలో వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నేటివరకు నష్టపరిహారం అందించలేదన్నారు.త్వరలో తుంగతుర్తిలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి రాజకీయ కార్యచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు.

యాదగిరిగుట్టలో యాదవసత్రం ఏర్పాటుకు కృషి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదగిరిగుట్టలో యాదవసత్రం ఏర్పాటుకు కృషి చేస్తానని శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్టవీరేష్‌యాదవ్ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా యాదవ సంఘం నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్న తర్వాత మొట్టమొదటిసారిగా సమావేశం ఏర్పాటు చేయగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.యాదవులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుదలకు ఈ కమిటీ పని చేస్తుందన్నారు.యాదవసత్రం ఏర్పాటు కోసం మంత్రులను, ఎమ్మెల్యేలను కలిసి సహకరించాలని కోరుతామన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి సిరమైన వెంకటేష్‌యాదవ్, ఉపాధ్యక్షులు మేకల బాలకృష్ణయాదవ్, గుండెబోయిన సురేష్‌యాదవ్, కార్యదర్శులు జక్కుల వెంకటేశ్‌యాదవ్, పోతుల వెంకటేష్‌యాదవ్, కోశాధికారి దండేబోయిన వీరేశం యాదవ్, అధికార ప్రతినిధి గుండేటి శ్రీనివాస్ యాదవ్, జంగిటి నర్సింహాయాదవ్, సంయుక్తకార్యదర్శి అవిశెట్టి రమేష్‌యాదవ్, కార్యదర్శి బింగి జంగయ్యయాదవ్, కావడి స్వామియాదవ్, తెల్జూరి శ్రీశైలంయాదవ్, ఎర్రబోయిన రమేష్‌యాదవ్, బండ నరేష్‌యాదవ్ పాల్గొన్నారు.



సీఎంరిలీఫ్ ఫండ్ పేదలకు వరం

ఆలేరుటౌన్: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం అన్నారు.పురపాలక సంఘంలో ఆదివారం లబ్దిదారులకు 5, 10, 11వ వార్డులలో లబ్దిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ చింతకిందిమురళి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, జిల్లా ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, బీఆర్ఎస్ పట్టణ ప్రధానకార్యదర్శి దయ్యాల సంపత్, మెరుగుకృష్ణ, కోనాపురం నాగరాజు, మాడిశెట్టి హేమందర్, మహిళా నాయకురాలు ఆలేటి అరుణ,బీఆర్ఎస్ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.